## జాతకం

పూజ్యునీయురాలు శ్రీ పద్మజా మేడమ్ గారికి యం.శ్రీలక్ష్మి నమస్కరాలు. నాకు ఇంకా వివాహం కాలేదు. ఆస్తిలేదు, తల్లిలేదు. నా వయస్సు 43 సంవత్సరములు నాన్నగారు సేవ చేస్తూ మా అన్నయ్యలు నెలనెలా ఇచ్చే

# నా జీవితం ఇంతేనా?

సొమ్ముతో సాగిస్తున్నాను. దయచేసి నా జీవితం, వివాహం, ఉపాధి, సంతానం, స్వగృహ యోగం ఉన్నయా లేదా తెలుపగలరు. జీవితాంతం ఎలా నెట్టుకురావాలో తలుచుకుంటే భయమేస్తుంది. దయచేసి చేయవలసిన పూజలు తెలపండి.

పేరు : యం.శ్రీలక్ష్మి
పుట్టినతేది : 15-06-1968
సమయం : రాత్రి గం॥ 07.30 ని॥
జన్మస్థలం : అనకాపల్లి, విశాఖపట్టణం జిల్లా

శ్రీలక్ష్మి!, మీది మకరరాశి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం. అయితే మీరు అడిగిన ప్రశ్న ప్రకారం అన్ని యోగాలున్నాయి. కానీ, చాలా ఆలస్యమే కనబడుతున్నది. కావున క్రింద సూచించిన పరిహారాలు తప్పనిసరిగా పాటించండి.

> నరాలకు సంబంధించిన ఇబ్బందులు, మానసిక అంశాంతి వంటి ఇబ్బందులు ఉన్నాయి.

**పరిహారాలు:**

1. చేతికి నవరత్నాలు, ముత్యం, పచ్చ వుంటే తీసెయ్యండి.
2. ప్రతి బుధవారం శివాలయాన్ని దర్శించండి (17 వారాల పాటు)
3. చేతికి కెంపు + పుష్యరాగం (2 క్యారెట్లు) కలిపి కుడిచేతి ఉంగరం వేలికి ధరించాలి.
4. ఉత్తర దిశలో ఇబ్బందులున్న ఇంట్లో మీరు నివశిస్తున్నట్లుంది. ఒకవేళ అదే నిజమైతే.. ఉత్తర ముఖద్వారం, ఉత్తరం తలుపు, ఉత్తరం పెరుగుదల, ఉత్తరాన ఏదో అడ్డంకి ఉన్నట్టుంది. దాన్ని వెంటనే సరిచేసుకుంటే కానీ మీ జాతకంలో దోషాలు సంపూర్ణంగా తొలగిపోవు.

★★★

**నా పేరు: నీరజ, పుట్టిన తేది: 1 నవంబర్ 1969, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా.**
**ప్రశ్న: మెడికల్ టెన్షన్, ఇంటి సమస్యలు, ఆరోగ్య సమస్యలు**

2011 నవంబర్ 8 నుంచి అనారోగ్యం. ఇంకా పెరిగే అవకాశం, క్లినిక్ సమస్యలు. 2009 చాలా ఇబ్బందికరంగా కనబడుతోంది.

పరిహారాలు...

1. చంద్రుడు అనుకూలము.
2. ప్రతి సోమవారం దేవాలయ సందర్శన.
3. శని, గురు జపం.
4. ముత్యం పనికిరాదు, నీలం వద్దు.
5. రూబీ (కెంపు) + పుష్యరాగం వెంటనే ధరించాలి (కుడిచేతి రింగ్ వేలికి కలిపి).
6. వాస్తు ప్రకారం 'వాయవ్యం' పనికిరాదు. తెగటం, పెరగటం వీధిశూల, ద్వారం, ముఖద్వారం ఎత్తు, కామన్‌వాల్ ఇవి అన్నీ కానీ, కొన్ని కానీ 'వాయువ్యం'లో వుండుట చాలా తప్పు. నరాలకు సంబంధించిన ఇబ్బందులు, మానసిక అంశాంతి వంటి ఇబ్బందులు ఉన్నాయి. కావున పైన చెప్పిన పరిహారాలు తప్పకుండా పాటించండి.

★★★

**నా పేరు ఈశ్వరరావు, పుట్టిన తేది: 12 నవంబర్ 1969, పుట్టిన సమయం: 11.55 (పగలు), పుట్టిన ఊరు మండలం: టెక్కలి.**
**ప్రశ్న: నా యొక్క జాతకకుండలి సంపూర్ణంగా నిర్మొహమాటంగా వివరించగలరు. అలాగే మా ఇద్దరు అమ్మాయిల జాతకాలకు కూడా పరిష్కరా మార్గం తెలియజేయండి. వారి వివరాలు కూడా ఇస్తున్నాను.**

**1. సీతామహాలక్ష్మి, పుట్టిన తేది: 12 ఏప్రిల్, పుట్టిన సమయం: 11.25 (అర్థరాత్రి), పుట్టిన ఊరు: విశాఖపట్నం**
**ప్రశ్న: మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా తెలియజేయండి.**
**3. యమున, పుట్టిన తేది: 20 సెప్టెంబర్ 2004, పుట్టిన సమయం: 11.50 మిడ్‌నైట్, పుట్టిన ఊరు: విశాఖపట్నం**
**ప్రశ్న: మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా వివరించగలరు.**

ఈశ్వరరావు గారూ, పత్రికాముఖంగా పూర్తి జన్మకుండలి వివరించడం సాధ్యమవుతుందా ఒకసారి ఆలోచించండి. అది సాధ్యం కాదు. ఎవరికైనా సరే క్లుప్తంగానే వివరిస్తాం. ఎందుకంటే.. మీలాంటి పాఠకుల ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వాలి కదా! మీకు సంపూర్ణంగా తెలుసుకోవాలంటే వ్యక్తిగతంగా వచ్చి కలవండి.



డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................
పుట్టిన తేదీ : ..................................
పుట్టిన సమయం : ............................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur,
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## 24-8-2014 నుండి 30-8-2014 రాశిఫలం



**మేషం: Aries** ( అశ్విని, భరణి, కృత్తిక - 1) : ప్రారంభంలో తండ్రి తరుపు వారితో చిక్కులు, ధనం నిలువ తగ్గిపోవుట, పెద్ద వారి యొక్క కోపమునకు గురిఅవుతారు. వృత్తిలో అభివృద్ధి ఉంటుంది. గౌరవం పెరుగుతుంది. కోర్టు వ్యవహారముల నుండి రుణముల నుండి విముక్తి లభిస్తుంది. వృత్తిలో అభివృద్ధికి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. మీ క్రింద పనిచేయు వారి నుండి సహాయ సహకారములు పెరుగుతాయి.



**వృషభం: Taurus** (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2): భార్యవర్గం వారి నుండి అనుకూలత, వృత్తిరీత్యా ప్రయాణములు చేయుదురు. కుంటుంబసభ్యులతో విరోధము, ఆదాయం కన్న ఖర్చులు ఎక్కువ అగును. రుణదాతల నుండి వొత్తిడి వస్తుంది. వాహన ప్రమాదములు జరుగుట, సొంత పనులు వాయిదా పడతాయి. విద్యావంతులలో స్నేహం ఏర్పడుతుంది.



**మిధునం: Gemini** (మృగశిర -3,4, ఆరుద్ర, పునర్వసు - 1,2,3): అన్నదమ్ములతో సహాయ సహకారం లభిస్తాయి. శుభ వార్తలు వింటారు. రక్తపోటు అజీర్ణము వంటి వ్యాధులు కలిగే అవకాశం ఉన్నది. రుణముల నుండి విముక్తి లభిస్తుంది. భార్య భర్తల మధ్య విరోధములు వస్తాయి. పిల్లల యొక్క అభివృద్ధి విషయాలలో అసంతృప్తి కలుగుతుంది.



**కర్కాటకం: Cancer**(పునర్వసు -4, పుష్యమి, ఆశ్లేష): ఫిత్రుల సహకారంతో ఆర్థిక సమస్యలు పరిష్కరించబడతాయి. మీ కుటుంబంలో ఒకరికి విదేశీ అవకాశాలు వస్తాయి. వృత్తిలో అభివృద్ధికి గురువుల యొక్క సహకారం లభిస్తుంది. ఆద్యాత్మిక కేంద్రాలు సందర్శిస్తారు. వృత్తిరీత్యా అధికారుల నుండి ఒత్తిడి వస్తుంది. స్త్రీలతో విరోధాలు వస్తాయి.



**సింహం: Leo** (ముఖ, పుబ్బ, ఉత్తర -1): సంతానంతో విరోధం వస్తుంది. స్థిరాస్తులపై ఆదాయం తగ్గుతుంది స్థిరాస్తుల విషయంలో బంధువులతో విరోధములు వస్తాయి. తల్లి గారికి అనారోగ్యం కలుగుతుంది. స్పెక్యులేషన్ వలన కలసివస్తుంది. ఉద్యోగస్తులకు అదికారుల వలన ఇబ్బందులు వస్తాయి. వ్యాపారస్తులకు ఆదాయం తగ్గుతుంది.



**కన్య: Virgo** ( ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2): మాతృవర్గం వారితో విబేధములు వస్తాయి. సేవకుల వలన పెంపుడు జంతువుల వలన నష్టం కులుగుతుంది. గృహనిర్మాణములు వంటి పనులు వాయిదా పడతాయి. సంతానమున కష్టములు అనారోగ్యము కలుగుతుంది. అధనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు వాయిదా పడతాయి. ధనమునకు ఇబ్బందులు వస్తాయి.



**తుల: Libra** (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3): అన్నదమ్ముల నుండి అనుకూలత సహకారం లభిస్తుంది. ధైర్యసాహసములు పెరుగుతాయి. పోటిలలో విజయం లభిస్తుంది.మాతృవర్గం వారితో విభేదములు వస్తాయి. కళారంగంలో ఉన్న వారికి వృత్తిలో గుర్తింపు వస్తుంది. నూతన అవకాశములు లభిస్తాయి. వృత్తిరీత్యా ప్రయాణములు చేస్తారు.



**వృశ్చికం: Scorpio** (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ): ధనలాభం కలుగుతుంది. రహస్య సంపాదన లభిస్తుంది. అధనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. మీది కాని ధనం లభిస్తుంది. వృత్తిరీత్యా అధికారుల నుండి వేధింపులకు గురి అవుతారు. అయినప్పటికి తోటి ఉద్యోగుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటారు.



**ధనుస్సు: Sagittarius** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1):వృత్తిలో అభివృద్ధి గుర్తింపు లభిస్తాయి.అజీర్ణము లేదా నరములకు సంబంధించిన వ్యాధులు కలుగు వచ్చు. వృత్తి రీత్యా స్వార్ధపరులైన వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయుటకు ప్రయత్నం చేస్తారు. మీ యొక్క వాక్ చాతుర్యంలో సమస్యలనుండి తప్పించుకుంటారు.



**మకరం: Capricorn** (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): అనవసర ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో అభివృద్ధి కొరకు చెడ్డ వ్యక్తులను ఆశ్రయిస్తారు. అధికారుల ఆగ్రహమునకు గురిఅగుతారు. మొకాళ్ల నొప్పులు వెన్ను పూసకు సంబంధించిన వ్యాధులు కలుగ వచ్చు. తండ్రి లేదా అన్నదమ్ములకు ఆర్థిక పరమైన సమస్యలు వస్తాయి.



**కుంభం: Aquarius** (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3):ఆర్థికలాభం కలుగుతుంది. విదేశములలో ఉన్న బందు మిత్రుల నుండి లాభం కలుగుతుంది. మీ పిల్లలు ఆర్థికంగా మీకు సహకరిస్తారు. మీ పరిశోధనలకు తగిన గుర్తింపు వస్తుంది. రుణములు వసూలు అగును వృత్తిలో అధనపు ఆదాయం లభిస్తుంది. ఉద్యోగస్తులకు స్తానచలనం కలుగవచ్చును.



**మీనం: Pisces** (పూర్వాభాద్ర -4, ఉత్తరాభాద్ర, రేవతి): ప్రయత్న కార్యములు పలిస్తాయి. వృత్తి వ్యాపారంలో లాభము కలుగుతుంది. పుత్రులు విదేశము వెళ్లుటకు అవకాశము వస్తుంది. భార్యకు అనారోగ్యం కలుగుతుంది. బంగారు ఆభరణములు అమ్మవలసి వస్తుంది. వ్యాపార భాగస్తులతో విరోధము వస్తాయి. చెడు వార్తలు వినవలసి వస్తుం ది.

సిద్ధాంతి డా॥ వి.జి. శర్మ, శతాబ్ధి పంచాంగకర్త
శ్రీజ్ఞాన సరస్వతి జ్యోతిష్యాలయము
చిలకలగూడ, సికింద్రాబాద్, సెల్ : 9440944132